
Regd No. N. 46 / M. 3813

10262

వెల ఒక అణా

మా ప్రచురములు

గోలకొండ కవుల సంచిక ౧రూ
గయోపాఖ్యానము (ప్రాచీన విధి) ౪ అ
ఉచ్ఛృంఖలుడను నాటకము ౨ ,,
నిజాం రాష్ట్ర పరిపాలనం ౪ .
ధరలన్నీ తగ్గింపబడినవి,
గోలకొండ పత్రికాలయం



ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

హిందువుల పండుగలు

కర్త.
సు. ప్రతాపరెడ్డి

300 పుటలు 2 అణాలు
కై ౧ రూ॥ మాత్రమే.

మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు,దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషసం॥ర కార్తీక బ॥ ౬ (౬-౨-౧౩౫౧ఫ.) సోమవారము సంచిక ౫౨

జపానును గురించి అందరికిని ఆందోళన

ఇంతవరకు మాస్కోవద్ద జర్మనుల పరాజయము

క్రిమియాలో జర్మనుసేనలు సెబాస్టపోలును సమీపించినవి

నవంబరు 3వ తేదినుండి 8వ తేదివరకు వచ్చిన వార్తలవల్ల క్రిమియాలో మాత్రమే జర్మనుల పురోగమనము ఆగకుండ సాగుచున్నట్లు కనిపించుచున్నది- మాస్కోను చేరుటకై వారు చేసిన ప్రయత్నములు ఇంతవరకు విఫలములైనవి. నవంబరు 3వ తేదిన జర్మనులు మాస్కో రంగమందు అన్నివైపులను ఇంతవరకు రష్యావారు ఉంచిన సేనలను రక్షించి క్రొత్త పోటులను చేయనారంభించిరి. కాలినిన్ యొక్క ఈశాన్యభాగమును జర్మనులు ఆక్రమించియుండిరిగదా! అక్కడినుండియు తక్కిన వైపుల జర్మనుసేనలు ముందుకువచ్చుచున్న స్థానములనుండియు జర్మనులను తరిమివేయుటకు రష్యనులు ఘోరముగా పోరాడిరి- తుదకు వోలానది యొక్క ఎడమచేతివైపునుండి రష్యనుల సేనలు వెనుకకుపోవలసివచ్చె కాలినిన్ తక్కిన వైపులనుండియు జర్మను సేనలు ముందుకు రాకుండ త్రిప్పికొట్టబడినవి- కాలినిన్ మొజెయిస్కు తూలా వైపుల పోరాటములు చాలవరకు మందగించెను- నారానదిని జర్మనులింకను దాటజాలకున్నారు- ఇట్లు రష్యనులు జర్మనుల మరొక పురోగమనమును ఆపుచు మాస్కో అన్నివైపుల భగ్నముచేసినను మాస్కోకు జర్మనులనుండి ఉపద్రవముతొలగలేదని నవంబరు 8వ తేదినాడు మాస్కో రేడియోలో ప్రకటించబడినది- కాలినిన్ వోలోకొలాంస్కు వైపులలో రష్యనులు జర్మనులు వదలిపోయినట్టి కొన్ని గ్రామాలను తిరిగి ఆక్రమించినారట. కాని తూలానుండి యుద్ధోపయుక్తమునైనట్టియు ధాదు ఉనునిర్మించు కార్ఖానాలను రష్యావారలు అక్కడి కింకను పూర్వమువలె తరలించలేదనిపోయినారు- తూలావద్ద జర్మనులు తమబలగములను చాలఎక్కువగా ఇంకను చేరుచుచేయుచున్నారట.

యుద్ధరంగమునందు దక్షిణమున జర్మనులింకను రోస్టోవు నగరము లను భేదించినట్లు వార్తలేదు- కాని డోనానదిని దాటుటకు, ఉత్తరకాకేసస్ ప్రాంతముచేరుటకును జర్మనులు నవంబరు 3వ తేదిన క్రొత్తపోటును వేయనారంభించిరి- కాని రష్యావారి సేనలు ఆపోటును తిప్పికొట్టినవి.

క్రిమియాలో రష్యాసేనలను రెండు శాఖలుగా చీల్చివేసినట్లును, ఒకశాఖ సెబాస్టపోలు మీదుగాను, ఇంకొకటి కెర్చిమీదుగాను తప్పించుకొని పోవ యత్నించుచున్నట్లును ఫార్టోవుకు ఉత్తరము నంబరు 30000 జనులు నివాసముగల అనేక పరిశ్రమల నిలయమగు పట్టణమును జర్మను సేనలు పట్టుకొన్నట్లు నవంబరు 3 తేదినాటి జర్మను ప్రకటనలోనున్నది- కుర్స్కు అనునది ఒక రైల్వే జంక్షను అయియున్నది- నవంబరు 8వ తేది నాటి జర్మను ప్రకటనలో నల్లసముద్రము నానుకొని యుండు క్రిమియాతీరమున కెర్చికున్న సెబాస్టపోలకు దాదాపు మధ్యనుండు ఫియొడోసియా అను రేవుపట్టణమును జర్మను సేనలు పట్టుకొనినట్లు తెలుపబడినది- అదేనాటి జర్మను ప్రకటనలో జర్మను సేనలు యైలా పర్వతములనొక చోట భేదించుకొని నల్లసముద్రతీరమునకు చేరి క్రిమియా నానుకొనియుండు సముద్రతీరమువద్ద సెబాస్టపోలు యాల్టా రేవుల పైవిమానములనుండి బాంబులను అధికముగా కురిపించుచున్నట్లు చెప్పబడినది- నవంబరు 8వ తేదినాటికి జర్మను సేనలు సెబాస్టపోలుకు ౬ పదిమైళ్ళ దూరమువరకు నిర్మితములైయున్న దుర్గములను సమీపించిరట- రష్యా నుండి వచ్చిన వార్తలలో కూడ జర్మనులు క్రిమియాలో నవంబరు 8వ తేదినాటికి అనేక జననివాస ప్రదేశములను ఆక్రమించగలిగినట్లు అంగీకరించబడినది. ఇపుడు జర్మనులు తుర్కీ సరిహద్దుమీదుగా రష్యాపైకి దూకవచ్చునను భయముతో రష్యనులు నల్లసముద్రమునను తుర్కీ సరిహద్దువద్దను దుర్గములను నిర్మించుచున్నారని ఒకవార్త వచ్చినది-

ఇంతలో ఉన్నట్లుండి లెనిన్గ్రాడు రంగమందు జర్మనుసేనలు నవంబరు 8వ తేదిన విజృంభించి కొద్దిచోట్లలో రష్యనుదుర్గములను భేదించినవి- కాని ఎక్కువచోట్లలో అవితరిమివేయబడినవి- జర్మనులు భేదించిన స్థానాలలో కూడ ప్రధానమైనజర్మనుసేన ముందుకురాకుండ ఆపబడినది-

ఇంకను ఉత్తరమున ఫిన్నిషుసేనలును, జర్మనుసేనలను నవంబరు 3వ తేదిన మర్మాన్స్కుకు ౧౦౦ మైళ్ళదూరమునకు చేరియుండెను- అక్కడినుండి రష్యావారివిమానాలు మర్మాన్స్కులు బాటపైనను, కిరంగుల క్రొన్స్టాటుపైనను తీవ్రములయినపోటులను వేయసాగెను- బాల్టికు సముద్రములో రష్యావారినౌకలు పదమటికిపోవసాగెను. నవంబరు ౧ వ తేదికిని, 3 వ తేదికిని మధ్య వైపునకిన్ లీనమున కొవిస్టోకు దూరమునందు మూడుపెద్దదీవులను అనేకములైన చిన్నదీవులను, క్రొన్స్టాటుకు ఈశాన్యమున ౪౦ మైళ్ళదూరమున ఫిన్లాండు సముద్రములోనుండు ఒకదీవిని ఆక్రమించినట్లును, తెల్లసముద్రముపైపు రష్యావారి కారేలియాలో తమసేనలు జారిపడినట్లును ఫిన్నులు నవంబరు 8వ తేదిన ప్రకటించినారు కాని మర్మాన్స్కు రంగమందు మంచుబాధయెక్కువగుటవల్ల అటుతర్వాత ఫిన్నుల సేనలు పెద్దప్రయత్నము చేయుచేయలేదు.

ఇపుడురష్యాలో పట్టణములలోను రైతులను, ఇతరఉద్యోగులను అనేకులకొలదిమందిని రైఫిళ్ళు పట్టుకొని యుద్ధముచేయుటకు తరిబీతు చేయుచున్నారు- ఇట్లు చేయుబడినవారలు రిజర్వు సేనగా నుంచబడెదరు

ఫిన్లాండుకు అమెరికా హెచ్చరిక

అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వము ఫిన్లాండు ప్రభుత్వమునకు ఒక హెచ్చరిక చేసినారు- ఫిన్లాండు ప్రభుత్వము తమతో మైత్రిగలిగియుండదలచిన దీనికెంటనే రష్యాప్రభుత్వముతో యుద్ధము మానివేయవలెనని అమెరికా ప్రభుత్వమువారు హెచ్చరించినారు- ఫిన్లాండువారు ఇంకను జవాబు పంపలేదు-

కాని నవంబరు ౬ వ తేదిన ఫిన్నిషు రేడియోలో ఏమాత్రమునకు సంబంధించినంతవరకు సంధి నిక చర్చలు జరిగియుండవచ్చునని- పెద్దరాజ్యములు యుద్ధమువిడిచి సాగి మంచినప్పుడు గా, ఫిన్లాండు తన క్షేమమునకవసరమగునంతకంటె ఎక్కువకాలముయుద్ధమును సాగించము- యుద్ధానంతమున సంధిసమావేశములోగాని మా సరిహద్దుల కడపటినిర్ణయము తేలజాలదు" అని చెప్పబడినది-

జర్మనీమిత్రుల పై యుద్ధపుఆలోచన

రష్యా ప్రభుత్వంవారు బ్రిటిషు ప్రభుత్వమువారిని ఇప్పటికీ మూడువారాలక్రిందట జర్మనీకితోడ్పడుచున్న ఫిన్లాండు హంగరీ, రుమేనియా రాజ్యములపై దండయాత్రచేయుటకై కోరినారు- బ్రిటిషు ప్రభుత్వమువారు ఇపుడాకోరికను గురించిన సాధక బాధకములన్నిటిని జాగ్రత్తగా ఆలోచించుచున్నారట.

కాకేసస్ పై జర్మనుల బాంబులు

కాకేససును పట్టుకొనుటకై జర్మనులు పోరాటమును ప్రారంభించినట్లు ఒకపత్రికయొక్క విలేఖరిఅనుచున్నాడు. కాకేసస్ రైలుబాటలమీదను దిగువవోల్గానదీ ప్రాంతముమీదను జర్మనువిమానలపు డేబాంబులు వేయుచున్నవట. క్రిమియాపూర్తిగ తమవశమైనతర్వాత జర్మనులునల్లసముద్రమును ఆక్రమించి కాకేసస్ పైతీవ్రమగు యుద్ధమును జరుపగలరట.

తుర్కీకివచ్చిన చిక్కు

ఇపుడు తుర్కీకి చిక్కువచ్చినది- తుర్కీ చుట్టును పశ్చిమోత్తరములుగా గ్రీసు, బల్గేరియా రుమేనియాలును, నల్లసముద్రమును ఉన్నవి- వీటిలో గ్రీసు, బల్గేరియా, రుమేనియాలు జర్మనులలోంగినవే కదా! క్రిమియాపూర్తిగా జర్మనుల వశమైనచో నల్లసముద్రముకూడ జర్మనుల హస్తగతమగును- కాకేసస్ మీదను జర్మనుల దృష్టియున్నదిగదా? ఇక ఒక్క తూర్పున బ్రిటిషువారి వశములోనుండు సిరియా, ఇరాఖు, ఇరానులున్నవి- దక్షిణములో మధ్యధరాసముద్రము పూర్తిగా జర్మనుల దెబ్బలకు తెలుపలేదుకదా! ఈస్థితిలో తుర్కీని బ్రిటిషుపక్షమువారును, జర్మనుపక్షము వారును తమతమవైపులలో చేరుటకు ఒత్తిడిచేయవచ్చును. ఇంతకల్లయుద్ధభయమునుండి తుర్కీని ఏవిధంగా తప్పించవలెనా అనుమహోగ్రాందోళనవల్ల కాబోలు తుర్కీ అధ్యక్షుడగు ఇనోనూగారు ఇటీవల తుర్కీ శాసనసభయగు నేషనల్ అసెంబ్లీ లో ఉపన్యసించుచు ఇపుడుయుద్ధముచేయుచున్న ఉభయపక్షములవారికిని శాంతిసంధికుదుర్చుటకు యత్నించసిద్ధముగనున్నామనిసూచించినట్లు "హిందూ" పత్రికయొక్క లండను విలేఖరి తెలుపుచున్నాడు- కాని ఈ సంధిసూచనకు బ్రిటను ఒప్పుకొనునా జర్మనీ ఒప్పుకొనునా? ఏదియు ఒప్పుకొనేరకంగా లేవు-

జపాను ఎటువైపు?

జపానువారు ఇపుడు ఎటువైపుదెబ్బతీయుదురోయని లోకమంతయు తదేకధ్యానముతో కనుపెట్టియున్నది. బ్రిటిషు ప్రభుత్వమువారు జపాను చర్యలనుకనుపెట్టి గమనించుచు, అవసరమైనపుడు తగినచర్యలను గైకొనుటకై జపాను ప్రాంతపు తమ ప్రధానసేనానియు. భారతదేశపు సేనానియు కలిసిపనిచేయునట్లు ఏర్పాటుచేసినారు- భారతదేశపు సేనానియగు వేవెల్ గారు సింగపూరుకు పోయి జపానుప్రాంతపు సేనానితో సంభాషించినారు. సరు రష్యనైరక శాఖ పతినిధులతోను సన్నిహితసంబంధమును పెట్టుకొనియున్నారు జపానురోడ బ్రిటిషువిధానమును మార్చుకొనవలసియున్నదైనను బ్రిటిషుప్రభుత్వమువారు ఆస్ట్రేలియా మున్నగుతమ డొమినియనుల ప్రభుత్వములతో నాలోచించుచున్నారు- ఆస్ట్రేలియా, న్యూజీలాండు మలయా, వచ్చినవారి ఈస్టిండీస్- ఈరాజ్యములవారలందరునుకూడ జపానును ఎదుర్కొను విషయములో ఒక్కటిగా పనిచేయునట్లు ఏర్పాటుచేయుటకై బ్రిటిషుప్రభుత్వపక్షమున డఫ్ కూపర్ గారికను పయనమగుచు మానిమాట్లాడవలసిన వారలతో మాట్లాడుచున్నారు- చైనాలో బ్రిటిషురాయబారి తమరాజ్యము చైనాతో సహకారముచేయునని చెప్పినారు.

జపానువారు అన్నిదేశాలనుండి తమప్రజలను తమదేశానికి రప్పించుకొనుచున్నట్లు ఇదివరలో తెలిసికొనియున్నాము ఇపుడు బర్మానుండికూడ తెప్పించుకొనుచున్నట్లు తెలిసినది.

జపానువారు ఎటువైపుపోటువేసెదరు అనే ప్రశ్న తేల్చుట కష్టముగానున్నది- ఇండోచైనాలో ఉంచబడియున్న జపానుసేనలిపుడు సంచలనములోనున్నవి- ౨౦ వేలజపానుసేన హాకోయికి పడమటగోడ్డులను విశాలము చేయుచున్నవి. ౧౦ వేలజపానుసేన సైగానుండి హైఫాంగునకు పంపబడినవి-౧౦వేలసేన హైఫాంగునుండి హైనాను దీవిలోకి చేరినది-చైనాలోని క్వాంగ్సి రాష్ట్రపు సరిహద్దువద్ద కొన్నిజపానుసేనలున్నవి- కొన్ని బర్మాసరిహద్దువైపు పోవుచున్నవి-కొన్ని థాయిలాండుసరిహద్దువైపు పోవుచున్నవి- కొన్ని ఎక్కడికోపంపబడుటకై క్యాంటను ప్రాంతములో చేర్చబడియున్నవి. థాయిలాండు ప్రభుత్వమువారు తమసేనలను తమ సరిహద్దునుండి లోపలికి రప్పించివేసినారు.

ఈ సైనిక సంచలనములన్నిటిని గమనించి చైనాప్రభుత్వప్రచురణశాఖ మంత్రి నవంబరు 8వ తేదిన ఇచ్చిన అభిప్రాయమేమనగా జపానువారు థాయిలాండుమీదికైనా దూకవచ్చును లేదా చైనాలోని యూనాను రాష్ట్ర ప్రధాననగరమునన్ను బర్మారోడ్డుముగియు చోటును అగు కున్మింగునగరముమీదికైనా పోవచ్చును- రష్యావారి సైబీరియామీదికికూడ పోవచ్చునేమో యని ఒక అనుమానముకూడకలుగున్నది-ఎట్లనగా, కొరియా యొక్క ఈశాన్యతీరమునందు చోషిన్ అను రేవువైపున కెవిమాయుఅనుపేరుగల జపానీయనౌకయొకటి నవంబరు ౫వ తేదిన ప్రేలుడుమందుకగిలి మునిగిపోయినది-రష్యావారు వేసిన ప్రేలుడు మందులఫలితముఇదియని జపానువారు రష్యాప్రభుత్వమునకు ఆక్షేపణపంపినారు-జపానువారు సముద్రములో ప్రేలుడుమందులను వేసియుండుటవల్ల తమనౌకయొకటి మునిగిపోయెననియు, ఇంకొకటి చెడిపోయెననియు పెట్టెంబరుగావ తేదిన జపానువారు రష్యావారికి ఒకఆక్షేపణ తెలుపుకొనియుండిరి-ఇవన్నియు జపానుకు సాకులుగా చిక్కవచ్చును.

అమెరికావారితో జపానువారు పసిఫిక్ సముద్రములో శాంతికొనుభంగకరులము కానందుటకై అమెరికావారుతీర్చవలసిన తరుణోదకలనుకూర్చి రాయబారములను జరుపుచుండిరిగదా! అవింకను ఎటుగాని తేలనందున వాటిని త్వరముగా ఏదోయొకవిధమున తేల్చివేయుపనిలో అమెరికాలోని జపానురాయబారిగా మూరాగారికి తోడ్పడుటకై జపానుప్రభుత్వమువారు సాబురుకురుసుఅనువారిని పంపినారు. వీరుఇదివరలో జర్మనీలోజపానువారి రాయబారిగనుండినవారు- వీరుజపానుచక్రవర్తినుండి ఒకసందేశమును జపానుప్రధానినుండి ఒకసందేశమును అమెరికాఅధ్యక్షుడగు రూజ్వెల్టుగారి కందజేయుటకై కొనిపోవుచున్నారట

జపాను అమెరికానుకోరుచున్న దేమియో నిర్ధారణగా తెలియుటలేదు- కానిజపానుపత్రికయొకదానిలో ఈక్రిందివిషయముల జపానువారు అమెరికానుండి కోరుచున్నట్లు సూచించబడినది-

(౧) ఇకచైనాకెంతమాత్రము సహాయముచేయరాదు, (౨) చైనానుజపాను ఇష్టమువచ్చినటు చేసికొననీయవలెను- (3) జపానుచుట్టును సైనికనావిక, వైమానిక స్థావరములను అమెరికా, బ్రిటను, హచ్చివారలు పెట్టరాదు, (౪) తూర్పు ఆసియాను జపానునకువదలివేయవలెను, (౫) ఇతరదేశాలలోని జపానీయులఆస్తులపై ఉన్న అంకెను వదలవలెను. (౬) పూర్వపువ్యాపారపుసంధులను పునరుద్ధరించవలెను, (౭) మాంచుకోను ప్రత్యేక స్వతంత్రరాజ్యముగ ఒప్పుకొనవలెను-

ఇవికోరినవలు: కాని వీటినిఅమెరికా అంగీకరించునని తెలిసికొనుటకై జపాను పత్రికలమాటలను గాన్వకవసరము చియుండునని మాత్రమే తలచవలసియుండును- జపానుప్రభుత్వమువారు చెప్పువరకు నిజముతెలియదు జపానుపత్రికలుమాత్రము ఇటీవలకొద్దిరోజులు అమెరికాతనచర్యలచే జపానుకీకనులిమిశేయుచున్నదని గోలపెట్టుచున్నవి.

రామాయణంలో పిడుఃలకథలన్నట్లు ఈపెద్దపెద్దవిషయాలమధ్య ఒకచిన్నవిషయము ఇంకను తల్లారకున్నది, ఇద్దరుబ్రిటిషువారిని జపానువారు అరెస్టుచేసినసంగతి తెలుసునుగదా? వారలనువిడిపించుటకు బ్రిటిషుప్రభుత్వమువారు యత్నించచు నేయున్నారు- ఈలోగా జపానీయులచర్యకుప్రతిక్రియగా కరాచిలోఒకరు, రంగూనులోఒకరు జపానీయులుఅరెస్టుచేయబడినట్లు ఇపుడు తెలిసినది- కరాచిలోనివారు ఇండియా ప్రభుత్వమువారి యుద్ధప్రయత్నములకు వ్యతిరేకమైన ప్రచారముచేయుచుండిరని ఇండియాప్రభుత్వము భావనచున్నారు.

మళ్లీ ఒక అమెరికానౌకకు దెబ్బ

అక్టోబరు ౩౧వ తేదిరాత్రి ఐస్లాండుకు పైబుతిదిశలో సాలిజాన్ అనుఒకఅమెరికానౌకపై జర్మనులు టార్పిడోలువేసిరి- ఇదినాశ్వకఅమెరికానౌక. ఈనౌకయు చెడిపోయెను అమెరికానౌకముంచబడిన రోజున ముందురోజు మూరుంచబడినది. ద ... అట్లాంటిక్ లో రెండుబ్రిటిషునౌకలు ముంచివేయబడినట్లు నవంబరు 8వ తేదిన తెలిసినది. ఇపుడు జర్మనుజలాంతర్గాములు అమెరికాతీరమునకు దాపులోతిరుగుచున్నవని ఒకకెనడానావధికారి నవంబరు 8వ తేదిన తెలిపినాడు- ఇపుడు అమెరికావారియొక్కయు కెనడావారియొక్కయు విమానాలు అమెరికాఖండ తీరమునానుకొనియున్న సముద్రప్రాంతాలలోతిరుగుచు కాపలాకాయుచున్నవి అవికొన్ని జర్మనునౌకలను ముంచివేసినవట అమెరికావారినౌకలు ౧౧౦ జర్మను జలాంతర్గాములను ఇదివరకే ముంచివేసినట్లు కర్నల్ నాక్సుగారు చెప్పినారు- బ్రిటిషువారివిమానాలుకూడ అట్లాంటిక్ సముద్రముపై తిరిగికొన్ని జర్మనునౌకలను ధ్వంసముచేసినవి-

స్టాలిన్ గారి ఉపన్యాసము

రష్యానియంతయగు స్టాలినుగారు నవంబరు ౬వ తేదిన మాస్కోలో పూర్వపుఅక్టోబరు విప్లవముయొక్క ౨౪వ వార్షికోత్సవసందర్భమున ఉపన్యసించుచు హిట్లరు పొరుగున రష్యాను బ్రిటను అమెరికాలనుచీలదీయుటకై బ్రిటనుకు పంపినయు ఆప్రయత్నము విఫలమైనందువల్ల ఇదుంజర్మనులు రష్యాలోగెలువలేకుండా ఉన్నారని జర్మనులను రష్యనులు ఓడించలేకుండిరి. రష్యావారికి టాంకులుతక్కువగా నుండుటచే హిట్లరుసేనలను మరొకవైపునను ఆకర్షించుట బ్రిటిషువారు పోరాడకుండుటయు త్వరలోనొకవైపునను హిట్లరుసేనలతో యుద్ధముప్రారంభించబడగలదనియు చెప్పిరి- రష్యాలో ప్రవేశించిన జర్మనీయుడు ఒక్కడైనను లేకుండ నాశనము చేయువరకు రష్యనులు పోరాడగలరని స్టాలినుగారు చెప్పిరి-

---

దానము

హైదరాబాదు(దక్కన్)నగరములో గౌలిగూడ ఆంధ్రబాలికా పాఠశాలకు వామనరావుగారి గ్రంథాలయమున వారికుమారులగు శ్రీ బాయికు వి...బారట్లాగారు ౧౦౦ రూ॥ దానము ఇచ్చిరి,

---

వెఱ్ఱి వెంగళప్ప కవిలె కట్ట

గోలకొండపాకాలములో గోలకొండ భి ల్లాలో కేతున్నట్టి సారంగుతమ్మయ్య వైజయంతీ విలాసం చాలా ముద్దుముద్దుగా వ్రాసినాడు. అం దు దేవదేవియో మరెదో కేసుంది అబోగముది నామాలు పెద్దగాతీర్చిన ఒక శ్రీవైష్ణవ అయ్యం గారిని చూచి అడిదోర్జా దాసి అన్నది అయ్యం గారైతే నావంటి వెఱ్ఱివెంగళప్ప అయినం-లవం చుకొనిపొయ్యేమనిషి, అనిత్యమువంగలి కంకణా లంక్రియారుణతా-రమనైనావినగూడదా. వట్టి చెవుటికప్ప! దానురాలిదండం వ్యర్థమైంది. బోగ ముదిఎంతటి చిన్నమనిషి, అయినా కోపము తెప్పు కొన్నది-ఎందుకంటే దానివెంట వుంకోబోగము దున్నది-దానిదేశెమాపును చూచి కిలకిలానవ్వింది ఏమిటీనవ్వు! నీవూ'' చాలించుకో! ఇట్లాంటి దొంగఅయ్యంగార్లను నేను చాలామందిని చూచి నాను కే

"ఇటువంటయ్యాలె కారా
చిటుకుమనక సంజె చీకటివేళ
సుటచేటీవిటులై యీ
కటకంబున తిరుగువారు కంజదళాక్షీ!

-సఅన్నది. అక్కడినుంచీ కథ పెరిగింది-ఆ దంతా నేనెందుకు చెప్పవలెనంటాను. ఇష్టముండే వాళ్లు వానిళ్లవాకు కొన్నిపద్యాలెత్తివేసి ముక్కు లుపెట్టిన వైజయంతీవిలాసాన్ని తెప్పించుకోని చదువుకోండి-

దేవదేవిఇప్పుడెందుకుజ్ఞాపకంవచ్చిందయ్యాఅంటే ఇదే గోలకొండ పట్నంపక్క-నేఉన్న మనకలకా లపు (అబిదముద్దల్) భాగ్యనగరం(అంటే భాగ మతీ పేరకట్టుబడినగరం)అదే దాన్నియిప్పుడు హైద్రాబాదు అంటారుకదా! ఈ సంగతంతా మీకున్నూ తెలుసునుకే అట్టి హైద్రాబాదునగర రాజ్యంలో ఇంతలో పురపాలకసంఘమునకు (అంటే ఉర్దూలోబల్దియా అంటారు) ఎన్నిక జరుగుతాయట. ఒకవాడనుండి ఒక బోగముది అభ్యర్థిగా నిలచిందట అదీర్ఘ సుమంగళిపేరు విమలాబాయిఅట ఆమె తెనుగుదైతే బాయిఅనే లోకనుమాత్రం కత్తిరించివేస్తానా అని బుద్ధిపు ట్టుంది. బాయిచెలికుఅంటే యేమిటి? అందులో బోగము స్త్రీపేరులో బాయి యెందుకుండవలెను సరేననవలెందుకులెండి ఆమెయింటిముచ్చట. ఆమె తనపవిత్రవృత్తి యేదైతేఉన్నదో దాన్ని సాగిస్తు కొంటూ ఉండరాదా? నగర జనకుల (City Fathers)తో పోటీ ఎందుకు పెట్టుకొంటుంది. వాడలనుండి ఎన్నికలలో నెగ్గి ప్రతినిధులుగా ఏర్పడేవారిని ఇంగ్లీషులో నగరజనకులుఅనుఅర్థం వచ్చేలికరుతో పిలుస్తారు-కర్మంచాలియో చాల కనో యీవిమలాబాయి నెగ్గితే ఆమెను నగర మాత అనవలసినదే నా?

ఇక్కడినుండీపేచీఅంతాను బోగముదేమిటి, పురపాలకసంఘ సభ్యురాలయ్యేదేమిటి? ఛీఛీ! పొంచిపెట్టుకోం. అదివస్తేమేం వెళ్ళిపోతాం లేకుం టేఅపెకోర్టవైనా ఖానూనుమార్చండి. ఆమె లీలావిలాసములతో నాట్యభంగిమములతో ఏగు దంచేలోపలనే ఖానూనును మార్చివేయండి అని కొందరంటున్నారట, ఇటువంటివ్యక్తులు యీలోక ఓంబులో ఉంటారని ఖానూనుచేసినవారికి తెలి యకపోయెను ఇటువంటినాయకపాని ఇంతపెద్ద పీటపెట్టి కూర్చుంటుందను దూరదృష్టి యెవ్వరి కీలేకపోయెను.

అయితే నగరజనకులా! ఒకచిన్నసవాలు మీ పైవేస్తాను నెమ్మదిగాతలోచించి జవాబియ్యం డి-పురపాలకసభలో ఒకబోగముది ఉంటే మీ ముల్లేమిపోయింది-ఆమె మానవజాతి కాదా! ఆమెకు ద్రవ్యములేదా? అందములేదా? సంఘము లో మర్యాదలేదా? అయితే ఆమెచెడ్డపనిచేసేమ నీనిఅని అంటారు-నాకు తెలుసునులే. చెడ్డ పనిచేసేదైతే మీరందరూ హైద్రాబాదు రాష్ట్ర ములో బోగంవారుండకూడదు అని శాసనం ఎన్నడైనాచేయించినారా! బయటబోగమువారు వస్తే లోపలిబోగంవారిదాయం పడిపోకుండా కట్టుదిట్టాలుచేసి శాసనం ఇటీవల అయిందటకదా! మరిబోగంవారులేనిపెండ్లి, సానులులేనిజల్సా, ఉ న్నదా? "లంజలురానిది గుడిరంజిల్లదు"అని మా తెనుగుకవి పూర్వంఏనాడో రాసివేసినాడు

అయితే బ్రిటీష్‌ఇండియాలోకూడా మునిసిపా లిటీలున్నవి-అక్కడెక్కడా బోగంవారున్నారు- కొన్ని మద్రాసు మునిసిపాలిటీలలో భోగపుసా నులు మునిసిపల్ సభ్యులు అయిండిరిమీకు తెలుసు నా? రెండేండ్లనాడేమో ఆంధ్రపత్రికలో చదివిం ది నాకుబాగాజ్ఞాపకం ఉంది-మద్రాసు రాజధాని లోని కర్నూల్‌పట్నంలో ఒకబోగముది మునిసి పల్ ఎన్నికలకునిలిచింది గెలిచింది-అట్లు ఆమె గెలుచుట ఆదరించవసూరకట-ఏకధాటిగా ౪-౫ ఏండ్లు సభ్యురాలుగాఉన్న అబోగము స్త్రీ సక్కన యొందనుపభలో నూరోప్యతలేనని పోటీచేసినా రో యెందనుతనాశహపడినారో యేమో ఆమ చ్చటమాత్రము ఆ ప్రపత్రికవారు వ్రాయక పోయిరి

మన హైద్రాబాదులో కమలాబాయి జహూరు అభ్యర్థినిగా నిలబడవలెను-ఆమెకుఓట్లు తప్పకుం డాఎక్కువగా దొరుకుతవి. నాకుఓటుహక్కుం దోలేదో ఉంటేమాత్రం తప్పకుండా ఆమెకు నాఓటుఇచ్చివేస్తా! మీరందరున్నూఇయ్యండి- స్త్రీకి సమానహక్కులియ్యవలెననికోరే సామ్య వాదులంతా ఇయ్యండి! ఉత్తిష్ఠ' జాగ్రత'' కమ లాబాయీ! నీకు జై

నీ పరమవిధేయుడు
వెఱ్ఱి వెంగళప్ప

—

లోకుర్తిరామచంద్రా చార్యులుగారికి బహిరంగలేఖ

ఆర్యా, తమరు గోలకొండ పత్రికయందు చాలాదినములనుండి సదాశివపేట ఆర్యసమాజ సభ్యులకు సమాధానము, అను లేఖ వ్రాయు చున్నారు. మగల అటులకే ఆ యనో ఆచార్య గారికి సమాధానమును వరోక లేఖ - కిరి- ఈ పరస్పర ప్రశ్నోత్తరములను మాబోటిజిజ్ఞా సువులెటులబోధ్యము కలుగ జేకుకోవలయునో తోచకుండా మిన్నకుంటిమి. కాని - స్వామిశ్రీ మహర్షి దయానంద సమ్మతమునిర్ధిరము గాఁ వ్రాసిన తర్వాత విస్పష్ట పాటవగు నేను ఆర్యసామాజికుడ నుకాకపోయినను, సత్యాభిలాషినై యీబహి రంగ లేఖను తమకువ్రాసి ఇందలిప్రశ్నలకు సమా ధానముపొదిన తర్వాత సిద్ధాంతమును ఆలో చింపబడు శంకలకు సమాధాన మియ్యదలచితిని, కావున నాయీప్రశ్నలకు బహిరంగలేఖద్వారా యీగోలకొండపత్రికలోనే జవాబిచ్చెదరు గాక!

౧ మీరిచ్చుసమాధానములు వ్యక్తిగతములా లేక సాంఘికములా? వ్యక్తిగతములైనచో పత్రిక యందెందుకు ప్రకటించితిరి? సాంఘికములగుచో అదియేసంఘము! ఆసంఘమునతమకు ప్రాప్యత రో తెలుపవలెను? తమరుసమాధానపరచబడినంత మాత్రమున తనుసాంఘికులందరు సమాధానము పొందినవారగుదురా!

౨ తమకేసంఘముతో బంధుత్వముగలవారగుచో తమ సంప్రదాయమెద్ది? అసంప్రదాయము లేక తమ సంఘపుమాన గ్రంథములేవి? వాటిభాష్యములలో నేటినిఠమరోప్పుకొనుచున్నారు? ౩. వేదములవ గమరేయిటులచుచున్నారు? వాటిపేరులేవి? బ్రా హ్మణములను, ఉపనిషత్తులనుగూడ వేదములని తలచుచున్నారా? ౪. పురాణములను స్వీకరిం చుచో అవియెన్ని? వాటిపేరులేవేమి? అపురా ణములనామములలో ఒకక్రమమున్నదా! ఉన్న చో అటులనే తెలియజేయుదురుగాక! ౫. పురా ణముల గ్రంథకర్తయెవరు? వాటిరచనాసమయమె ద్ది? ౬. పురాణములలో కొన్ని పూర్వపక్షమునకు చెందినవని తమరుభావించుచో అవియేవి! వాటి లో కొంతభాగమే పూర్వపక్షమగునా? లేకసం పూర్ణమా? ౭. యుగమునకు ధర్మమునకు యేసం బంధమున్నదని తమరూహించుచున్నారు? ఈయు గమునకు చెందుస్మృతులెవ్వి? కలియుగసమాప్తి యెంతకాలమునకగును? ౮. సంప్రదాయము లె న్ని? వాటిబాహ్యచిహ్నములేవి? మరియు మీ బాహ్యచిహ్నములే? ౯. సత్యార్థప్రకాశమును యేభాషలో చదివితిరి? దానిని ఎంతవరకు ఒప్పుకొ నుచున్నారు? ౧౦, తమపేరులో "ఆచార్య" శబ్దముచేరియున్నది దానినిర్వచనమేమి?

మహాశయా! మన్యప్రాంతమనత్యం తాంధకార ములోపడియున్నది. సర్వవిధముల పతితమైయు న్నది. మనలోటివిద్యాంసులే పరస్పరకలహము పెంచుకొనుచుంటే మూర్ఖులస్థితియూహించతర మా! కావునమతో విన్నవించునదేమనగా నా యీప్రశ్నలకు కేవలమొక్కొక్క వాక్యము లోనే జవాబు యిచ్చెదరుగాక! తర్వాత మీరే కుసమాధానము మీఆశ్రమునకే యిచ్చెదను, తర్వాత మనకుజరుగు ఉత్తరప్రత్యుత్తరములన్నిటి విస్పష్టాకారముగా ప్రకటించి విశాలాంధ్రు లకే కాక సమస్తాంధ్రులకు స్థిరసాహిత్యముగా నుండునటుల చేయుదుము! తమరిందులకే సమ్మ తించెదరుగాక!

ప్రభాకరరావు దేశముఖు
కరీ నగరం [జిల్లా] శైలాం.

—

—విద్యుచ్ఛక్తి యొక్క ఉత్పత్తి—

(డాక్టర్ శివనారాయణగారు)

డాక్టరుగారు హిందూస్థానములోని విద్యు చ్ఛక్తి (ఎలెక్ట్రిసిటీ)ఎంతహీనస్థితిలో ఉన్నదో యూరోపు అమెరికా దేశాలతో పోల్చిచూపిం చుచూ హైద్రాబాదులో ఉస్మానియావిద్యాపీ ఠమువారికొరకై ఒక ఉపన్యాసమిచ్చియుండిరి అందలివిషయాలుమంచివిజ్ఞానప్రదములైయున్నం దున వాటిలోనిముఖ్యమైనవాటిని ఇందువ్రాయు చున్నాము.

నేలబొగ్గు, నూనెగనులుఉండేతావులందు వి ద్యుత్తును అంతగా లెక్కపెట్టరు. అటువంటిస్థలము లే చాలాపనికివచ్చుచుండును: కాని అవిలేనిచో ట విద్యుత్తుకంటేది లేదు హిందూస్థాన ములో దేవుడిచ్చినమహానదులకు కొదువలేదు వా టినుండి జలపాతములనుసృష్టించి విద్యుత్తును చా ల అగ్గువగాసిద్ధము చేయవచ్చును

హైద్రాబాదు సంస్థానములో ఇంతవరకు ఒ క్క-హైడ్రో ఎలెక్ట్రిక్ కూడా అనగా నీటిను డిపుట్టించేవిద్యుత్తులేదు- ౧౯౩౧ లోనే ఏదోఒక పెద్దజలవిద్యుత్తును స్థాపించునున్నారని వింటిమి- కాని దానిజాడయింతవరకు లేదు, హైద్రాబాదు రాష్ట్రములో చాలా నేలబొగ్గుఉన్నది. అందుచే త బహుశా ఇక్కడివారికిజలవిద్యుత్తుపై అభి మానంలేకపోయింది, దక్కన్ లోని మహానదులే రాష్ట్రముగుండా పారుతూఉండగా జలవిద్యుత్తు ఎంతకావలిస్తేఅంత సృష్టించవచ్చును

హిందూస్థానములోఉండే జలవిద్యుత్తులన్నం తానూడి లెక్కచూస్తే అవన్నింటిలో ౫ లక్షల ఎలెక్ట్రిక్ గుర్రపుశక్తి కనబడుచున్నది

కనడాలోని ఒక్క-నయాగరాలోమాత్రమే యీ భారతదేశములోని పైశక్తియంత మూడంతల శక్తిగల జలవిద్యుత్తును సృష్టించినారు కనడా లోని ఒంటేరియాకంపెనీవారు ౧౯౩౩ డిసెం బరునెలలోమాత్రమే ౧౭ లక్షల ౭౦వేల గుర్ర పుశక్తిగలవిద్యుత్తు సప్లయిచేసినారు.

మొత్తంహిందూస్థానంలో ఈక్రిందిజలవిద్యు త్తులు ఇంతవరకునిర్మింపబడి పనిచేయుచున్నది-

జలవిద్యుత్తుస్థలం	దానివైశాల్యం	అందలికిలోవాట్లు
డార్జిలింగు	౭౦౦,౭౫౦	౬౫౦
కావేరిజలపాతం	౨౭౫౦౦౦౦	౩౬౫౦౦
టాటాపవరుకంపెనీలు	౧౫౬౦౦౦౦౦	౧౨౩౫౦౦
పైకారా	౧౪౦౦౦౦౦	౧౨౮౫౦
పల్లివాసలు	౩౧౦౦౦౦౦	౭౫౦౦
మెట్టూరు	౧౭౦౦౦౦౦	౨౦౦౦౦
పెరియార్	౧౨౨౦౦	౧౫౦౦౦
మాండీ	౬౮౦౦౦౦	౪౭౦౦౦
గంగానదికాలువ	౧౫౭౫౬౮౦	౫౭౫౦

మొత్తంహిందూస్థానములోని జలవిద్యుత్తు మూలాన మనిషికి ఒక్క-కిలోవాటులప్రకారం విద్యుత్తుసప్లయిఅగుచున్నది. కనడాలో మనిషికి ౭౫౦ కిలోవాట్లు జలవిద్యుత్తు సప్లయిఅగుచు న్నది.

చాలాఎత్తయిన జలపాతాలుంటేనేకాని జల విద్యుత్తు ఉత్పత్తికానేరదని కొందరుభ్రమపడు దురు, అదిసరికాదు ౨౦ అడుగులఎత్తునుండిపడు నీటిజలపాతములనుండికూడా విద్యుత్తు ఇవే హిందూస్థానములో ఉత్పత్తియగుచున్నది.

విద్యుత్తునుఎక్కువగా గ్రామాలకు సప్లయి అగునట్లుచూడవలెను. పైనూరువారట్లేచేసినారు వారినిచూచి ఆయోధ్య లగా పరిగణించువారు నుచేసినారు పంజాబుసంస్థానముగూడాలోనుఆ దేవిధముగాజరుగుచున్నది

ఈదేశములో దేవుడు రసాయనపదార్థాలకు నుకూలమగువస్తువులనెన్నో సృష్టించిపెట్టినాడు, జలవిద్యుత్తే ఎక్కువబట్టితే అచ్చటలభించేనాక ర్యా లెన్నడి తేరసాయనపరిశ్రమలకు అపారమైనవృద్ధిక లుగును

—

ప్రధాన మంత్రి ఛతారీ నవాబుగారి కార్యక్రమము

గుల్బర్గా, ౨౬ ఆబాన్ ౫౧ఫ.

ప్రభుత్వ ప్రకటన శాఖవారిట్లు తెలుపుచున్నారు.—

హైదరాబాదు ప్రధానమంత్రిగారు గుల్బర్గా పట్టణానికి పర్యటనకై వెళ్లిరి—శ్రీవారు జిల్లాల పర్యటనము చేయుట ఇదే మొదటిసారి— గుల్బర్గా సంచార్త్రిక ములందు ప్రఖ్యాతికాంచినది— గుల్బర్గావాసులు చాలా ఉత్సాహముతో వారిరాకకెదురుచూచి వారు వచ్చినప్పుడు అమితోత్సాహముతో స్వాగతమిచ్చిరి—దక్కనులో మొదలు ఇస్లామీ సామ్రాజ్యమునకు గుల్బర్గా మొదటిముఖ్యపట్టణము. వేలకొలది స్త్రీపురుషులు వీధులలో వారిని చూచుటకు నిలిచియుండిరి— వారివెంట కార్యదర్శి కే. యం. అన్సారీగారుండిరి—శ్రీవారికి మునిసిపాలిటీ స్వాగతమిచ్చెను—నగరప్రముఖులును వచ్చియుండిరి—శ్రీవారికి నిండు గావూలవారాలు వేసిరి—శ్రీవారు మొట్టమొదట హజ్రత్ ఖాజా సేవా దరాజబందా నవాజ్ అను నిజాంరాష్ట్రసంరక్షకవలీయొక్క గోరీని దర్శించుకొనిరి—దర్గాకు సంబంధించిన నానాపాఠశాలలను తిలకించిరి— ఆబిడ్డ యొర్పాట్లు వారుచాలా మెచ్చుకొనిరి—దర్గానుండి వెళ్లిపచ్చునప్పుడు ౨౫౦రూ॥ నజరు ఇచ్చిరి— ౫౦ రూ॥ పిల్లలకు మిఠాయిపంచిపెట్టుటకిచ్చిరి. తర్వాత అనాథలను కరణలసప్పుడేవరాన్ని చూచిరి— [illegible]

[illegible]

ఆర్యసమాజ స్థాపనపై నోటీసు

౨౪ ఆబాన్ తవాడు నేను నారాయణపేటనుండి తిరుగుతూరు గ్రామములో ప్రచారంచేసి ఆదివసము సమాజస్థాపన ధ్వజారోహణచేసితిని. ఆ నాటిరాత్రి ౧౧ గంటలకువాకు ఒకనోటీసు పోలీసువారినుండి అందినది. నోటీసులో క్రిందిప్రకారంగా వ్రాసియున్నది.

నోటీసుముంతజిం కొత్వాలిస్టేషన్ నారాయణపేటకు చేరినుంది తేది—౨౫ ఆబాన్ ౧౩౫౧

బనాం సాంబమూర్తి మరియు గొల్ల చెన్నయ్య మరియు హనుమంతరావు నివాసం తిరుగుతూరు—

ముబారిక్ సాహబ్

మీరుజబ్దా షర్త్ సమాజమును స్థాపించుచున్నారట. మీ కెవరు సెలవిచ్చినారో తెలిపేది. లేనిపక్షాన మీపై చర్యపుచ్చుకోబడును

ముబారిక్

ఈనోటీసు జూచి నాకు ఆశ్చర్యంకలిగింది. కాళ్వక్రిల్ హాల్ కాలో ఇంతవరకు ౫—౬—సమాజములుస్థాపించబడెను, జిల్లాలోకూడ సమాజం స్థాపించబడెను. కాని ప్రభుత్వాజ్ఞ పొందడంలేక అజ్ఞాపత్రం చూపించడం అవసరంకాలేదు. సత్యాగ్రహానంతరం ఆర్యసమాజపు హక్కులు ప్రభుత్వం ప్రసాదించి రెండు సంవత్సరములుకావచ్చెను. అట్టిహక్కు అనుసరించి ధర్మప్రచారం సమాజస్థాపనం చేయుచున్నాముకాని [illegible]

[illegible]

ఇట్లు
సాంబమూర్తి సిద్ధాంతరత్న
తేది ౩౦—౧—౫౧ ఫస్లి

విద్యావారము పోలీసుల వైఖరి

జన్గాంతాలూకానుండిలేఖ

[illegible]

తెలంగాణ ప్రాంతములో విద్యావారము

(స్థాయిసంఘ ప్రకటన శాఖ)

హైదరాబాదు ఆబాను ౩౦

మహబూబునగరము జిల్లాకు చెందినమక్తల్ తాలూకాలోని గ్రామమగు శ్రీకల్ లో ౧౭ ఆబాను ౧౩౫౧ గురువారము నాడు విద్యావార సందర్భములో బహిరంగసభ జరుపబడెను— మిక్కిలి సంఖ్యలో పురప్రముఖులు రైతులుహాజరైరి— స్థానికులురాత్రి పాఠశాల స్థాపించుటకు నిశ్చయించిరి—

౧౫ ఆబాను ౧౩౫౧నాడు వర్ధి తాలూకాకు చెందిన మహమ్మదాబాదు అను గ్రామములో సభ ఏర్పాటుచేయబడెను. కాని స్థానికము [illegible] తవాతావరణము బాగులేనందున విరమింపబడెను— తిరిగీత్వరలో నే ఆగ్రామములో ప్రచారము గావింపబడుటకు నిశ్చయించనైనది—

మహబూబునగరము తాలూకా [illegible] బాదేపల్లిగ్రామములో [illegible] ౧౩౫౧నాడు బహిరంగసభజరిగెను. శ్రీజానపాటి సత్యనారాయణగారును తదితరులు త్వరలో నే రాత్రిపాఠశాలస్థాపించుటకు ప్రయత్నించుచున్నారు—

హైదరాబాదుజిల్లా ఆంధ్రజనసంఘపక్షమున హైదరాబాదునగరమునందు ౧౪ ఆబాను నాడు ముషీరాబాదునందును ౧౫ ఆబాను అలియాబాదునందును, ౧౬ ఆబాను సుల్తాన్‌షాహినందును [illegible]

[illegible]

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర కార్తీక బ॥ ౬
సోమవారము

ఆర్థికాభివృద్ధి

బడ్జెట్లో "సిలిసి"(మిగులు, Surplus) చూపించినంతనే దేశకాల పరిస్థితులు బాగాడున్నవని కాని ప్రజాభివృద్ధికరకార్యములకు బాగాయిచ్చినారని కాని అనుకొనడముపొరబాటు. గొప్పప్రజాశాసకరాజ్యాలు అనిపేరుపొందిన ఆంగ్లస్థానము, అమెరికా, ఫ్రాన్సు, దేశాలలో ఎప్పుడును లోటుబడ్జెట్లేకాని ఎన్నడున్నూ మిగులుబడ్జెట్లు ఆదేశాలుఎరుగవు. ప్రజలఅవసరానికి బాగా అప్పుచేసియైనా వ్యయముచేయవలెను, అనవసరమైనవ్యయాలను కఠినముగా విమర్శించవలెను. విమర్శించువారి(వ్రాతలను సానుభూతితోచూడవలెను. అట్టివ్యయాలను(ప్రభుత్వమువిచారించి తగ్గించవలెను. సర్కారీఉద్యోగులనుండి దిట్టముగా గట్టిగాపని తీసుకొనవలెను. ఈవిధముగాచేసిన దేశాభివృద్ధికలుగును.

మనహైదరాబాదు రాష్ట్రములో నూతనముగాజన్మించినఐక్యతాభివృద్ధి సంఘమువారు రాష్ట్రములోని ఉద్యోగముల నియామకముగురించి స్పష్టముగా కొంతవరకు వెల్లడించినారు. వారిట్లన్నారు.

"గతించిన ౧౫సంవత్సరములనుండియు ప్రభుత్వమువారి వ్యయమునుగురించి గోలపెట్టితేపాపముచిన్న చిన్నగుమాస్తాలజీతాలలో కోతలుకోసినారు... వ్యక్తులకు లాభంకలిగించే నిమిత్తమై జీతాలను హెచ్చించినారు. పైగాఅలవెన్సులిచ్చినారు. కొందరికి కారణములేకుండా ఉద్యోగమిచ్చినారు... పెద్దఉద్యోగుల జీతాలలో కోతకోసి అవసరములేని ఉద్యోగులనుతీసివేసి చిన్నఉద్యోగులజీతాలు ఎక్కువచేయవలెను."

పై వాక్యాలలో అక్షరమక్షరము అర్థవంతమైనది. ఈ ముచ్చటనే మేము ఏండ్లతరబడి మాటిమాటికిచెప్పుచున్నాము. ఇంతెన్నిమారులు మగలమరలచెప్పినను మామాటలకు పునరుక్తిదోషము పట్టదు. ఈవిషయాన్ని వివరించిచెప్పవలసినములేదు. ప్రభుత్వమువారు ఒకబహిరంగవిచారణసంఘము నేర్పాటుచేసిన ప్రజలయొక్కయు ప్రజానాయకుల యొక్కయు అభిప్రాయాలసహాయమును కూడా పొందగలుగుదురు. ప్రభుత్వానికి అపాయకారియు, హితాకారియునగు ఇట్టివిషయములో విచారణసంఘమును నియమించుటలో సందేహానికి తావే యుండదు.

ప్రజలఆర్థికాభివృద్ధికి ఒకవిధముగా గ్రామాధికారులు ఆటంకకారులై యున్నారు. అయితే గ్రామాధికారుల అధికారాలుతగ్గించితే యాపీడవదులుతుందని ఐక్యతాభివృద్ధిసంఘమువారి భావన. పటేలుపట్వారీలకు ఏమైన అధికారాలు మిగిలియుంటేకదా వాటినిలాగుకొనవలసినది! హారు౩౫గ్రంథాలెప్పటికిన్నీ చెడవ్రాయుచుండే వ్రాతకాండ్రు "ఖడే ఖడేగా చప్రాసీలచేకచ్చేరీలలో హాజరు చేయబడేగులాములు. పై అధికారులు ఏకవచనమునందే పటేలుపట్వారీలకు ఆజ్ఞలు, మందలింపులు, వ్రాయుచుందురు. అయితే వీరిఅధికార మెందున్నది? ప్రజల అవిద్యలోను మాల్గుజారీఖానూను లోపములోనుఉన్నది! ప్రజలకుచదువు రానందున చిన్న చిన్నవ్యవహారములో కూడా వారినికష్టపెట్టుదురు. పైగానష్టపెట్టుదురు. ఒకచిన్నఉదాహరణముతో మాత్రమే యీవిషయాన్ని నిరూపింతుము. ఒకడుతనభూమిని ఇంకొకనికమ్మితాడు. రిజిస్టరీకూడాఅగును. బ్రిటిషిండియాలో రిజిస్టరీతో పాటు రాజీనామా కబూలియతులు కర్ప్యలుతగులకుండా తీసుకొని తహాశీలుకుపంపుదురు. తహశీలువారు గ్రామానికిపంపుదురు. అంతటితోవ్యవహారముముగిసిపోవును. మనరాష్ట్రములోని కార్యకలాప పరిశ్రమపరంపరా విశేషములేమనగా — రిజిస్టరుకాని యేమైనాకాని ఉభయులుకలిసి తహశీల్దారుకచ్చేరికి వెళ్లవలెను. స్టాంపులతోటి విజ్ఞప్తులు రెండిచ్చుకోవలెను. రిజిస్టరు మూలపత్రము దాఖలు చేసుకొనవలెను. దానినకలున్నూ దాఖలుచేసుకోవలెను. రిజిస్టరు ఉర్దూలోనేఅగును- బ్రిటిషిండియాలో జిల్లాభాషలోఅగును- మనరైతులకు ఉర్దూతెలియదు. ఉర్దూతెలిసినవారికి కొన్నిరూపాయీలను సమర్పించుకొని వ్రాయించవలెను- అట్టినకలును మూలముతో తహసీల్దారుగుమాస్తా సరిపోల్చి మూలానికిసరిగాఉన్నదని వ్రాయవలెను అనరిపోల్పు శ్రమకుకొన్నిరూపాయీలు సమర్పించుకొనవలెను. సర్కారీలెక్క ప్రకారం ఇచ్చుకొనే దేకాకుండా సర్కారీగుమస్తాకు ఏమిన్నీయిబ్బంది పెట్టకుండా వేరేపారితోషకమనండి మరేమన్నాఅనండి చాలాతావులలో ఇచ్చుకోవలెను. ఈయాచారములేదనేవారు కాస్త యే గ్రామమ్మైనా పోయివిచారించుకో వచ్చును. ఇంతటితో వ్యవహారముఅగలేదు-తహసీల్దారు పెద్దమనిషి,మంచిమనిషి, అయితే వెంటనేఒకనోటీసుప్రకాశమానం చేయించును- అదికొన్ని వారాలపాటు గ్రామంచావిడీలోని స్తంభముపై అతికించబడును. మరిగ్రామములోని పట్వారీగారున్నారుకదా వారినిమరిచితే యెట్లు? ఆయనయేమిన్నీ పేచీగిచిపెట్టకుండా ఆయనకున్నూ తృప్తిపూర్తిగాసమర్పించుకోవలసినదే లేకుంటేనో అదేవ్యవహారములోకాని మరేయితరవ్యవహారములోకాని అడ్డకట్టువేసితీరుగు తాడు-ఇన్ని అంచెలు కంచెలుదాటి తిక్కరైతుమళ్లీకచ్చేరీలో హాజరై అచ్చటిచప్రాసీలనుకూడా ప్రసన్నముకావించుకొని పట్టామార్పుచేయించి తనపేరపట్టా తెచ్చుకొనేవరకు యుద్ధరంగములోనుండి సజీవంగాబయటపడినట్లుగా ధన్యుడగుచున్నాడు- ఎంతచిన్న విషయానికి ఎంతపెద్దశ్రమ. మాల్గుజారీలోని ఇట్టిలోపాలను పుట్టలుపుట్టలుగా చూపించవచ్చును- బ్రిటిషిండియాలో జరిగినమార్పులను దృష్టిలోనుంచుకొని మనరాష్ట్రములోను మార్పులు చేయించి రైతుల ఆర్థికనాశనాన్ని అరికట్టవలసియుండును- కానిచీటికిమాటికి పటేలుపట్వారీలను ధ్వంసముచేతామనే సకలలోగనంజీవనీప్రయోగము మంచిఉద్దేశ్యముతోకూడినట్టిది కానేరదు.

ఆదాయంపన్నును గురించిమేము చాలామారులు వ్రాసినందున దానినిగురించి మరలవ్రాయుటఅనవసరము- రైతులకును ప్రభుత్వానికి మధ్యఒకవ్యాపారసంఘమేర్పడి రైతులను నష్టపరుచుచున్నమాట ముమ్మాటికినిజము. గ్రామాధికారులు రైతులఅవిద్యనుండి యెట్లులాభముపొందుచున్నారో వ్యాపారులు అదేవిధముగా లాభముపొందుచున్నారు- ఒకరైతుతోటలువేస్తే దానిలోనిఫలితమును నగరానికిపంపితే అచ్చటఒకపండ్లబుట్ట ౧రూపాయికి వేలమగునపుకొనును- దాన్నికొన్నవాడు పెద్దదుకాణముకలవాడు. అతడుదానిని చిల్లరఅమ్మకంవారికి ౨రూపాయిలకమ్మును- వారినగంపపెట్టుకొనిఅమ్మువారు దానిని౩రూపాయిలకమ్ముదురు- అనగా రైతునకు ౨రూపాయిలు నష్టమయ్యెను- ప్రతివిషయములోను ఇంచుమించు ఇట్టికథయే జరుగుచుండును- దీనిని నిరోధించుటకు వ్యవసాయ సహకారసంఘా లేర్పాటు కావలెను- నగరాలలోని వేలమువేయువారిఅడ్డాలలో రైతులకుఎక్కువ లాభమువచ్చు ఏర్పాట్లుచేయవలెను.

ఐక్యతాభివృద్ధి సంఘమువారు ఒక సువర్ణాభిప్రాయాన్ని ఇచ్చినారు- అది చాలామంచిది- అదేమనగా అల్పవ్యవసాయమువారికి పన్నులలోమాఫీ (పరిహారం) ఇయ్యవలెను- మధ్యరకమువారి పన్నులలో తగ్గింపుచేయవలెను- అనువిషయము చాలామంచి అభిప్రాయము. ప్రభుత్వాదాయములో తక్కువగుటనిజమే. అందుచేత సుఖముగాబాగా సంపాదించిన పైవర్తకులపై,సర్కారీఉద్యోగులపై, ఆదాయంపన్ను తగిలించితీరవలెను-

పైసంఘమువారు ఖద్దరును వృద్ధిచేయవలెననీ,రాట్నాలనుపంచిపెట్టవలెననీ, అభిప్రాయమిచ్చియున్నారు- ఇట్టిఅభిప్రాయాలకు విలువయుండనేరదు- ఈసంఘకార్యనిర్వాహకవర్గములో ఎందరికివదుకుటవచ్చును- ఎందరుఖద్దరు వేసుకొనుచున్నారు- ఎందరియిండ్లలో రాటాలున్నవి? ఈవివరాలువినుటకు కుతూహలపడుచున్నాము- తాముచేయనట్టి, తమకువిశ్వాసములేనట్టి, విషయాలలో జోక్యము కలిగించుకోరాదు- మనరాష్ట్రములోనికి రాష్ట్రప్రజలకునష్టముకలిగించు పొగాకు సబ్బు అత్తర్లు సువాసననూనెలు, బూట్లు మున్నగునవెన్నియోకలవు- ఇవిరాష్ట్రములోసిద్ధముకాగలవు- బయటనుండి తెప్పించుటను మాన్పించవలెను- ఈవిధముగా ప్రభుత్వము నాచరించిన దేశమందలి ఆర్థికాభివృద్ధి బాగాకలుగును. ఈభావాలనుప్రకటించిన ఐక్యతాభివృద్ధిసంఘమువారు ప్రశంసనీయులు-

---

స్టాంపుని వేదిక

హైదరాబాదు ప్రభుత్వమువారు ౧౩౪౯ఫసలీవాటి స్టాంపుశాఖానివేదికను ఉర్దూలోప్రకటించిపంపినారు — దానినిగోలకొండపత్రికాలయములో కృతజ్ఞతతో అందుకున్నాము-

---

హోంశిక్రటరీకచ్చేరీలో షేరుదారుగు ఉన్న సర్కారీగుమాస్తా ఎక్బాల్ సభా, షైల్,౧ ల్లరసాహాబు మీర్జ్ఞదొ గరిజా చేసినందున పోలీసువారు నిర్బంధించి చా... సినారు

౨౨వ ఆంధ్రమహాసభ

ఆహ్వానసంఘపు విన్నపము

ఆంధ్రసోదరులారా!

మేము ఎన్నివిధములనో ప్రబోధించితిమి విన్నవించుకొంటిమి, కాని ఇప్పటికి ప్రతినిధులపేర్లు కొని వారిపేర్లపంపినవారు మిక్కిలితక్కువమందియే అని తెలుపవలసి వచ్చినందుకు మిగులవగచుచున్నాము. కారణమేదైనను ఇక్కడప్రదేశములనుండి ప్రతినిధులపేర్లు రావలసియుండుటచే అవిపంపనివారి సదుపాయముకొరకు ఇదివరకు పెట్టిన గడువుమతి వారమునకు..... అనగా నవంబరు ౧౫వ తేదివరకును పొడిగింపబడినది.

కాన దయచేసి ప్రతినిధులను పంపువారును ప్రతినిధులుగా రాదలచువారును శ్రద్ధవహించి సంస్థలపనారీశములలోను, బహిరంగసభలలోను ఎన్నికలుజరిపించి-మాకు తెలిపి-తమదేశాభిమానమును వెల్లడింపకేదిదను ప్రతినిధులపేర్లు తెలిపినవారికిని తెలుపబోవువారికిని మాకృతజ్ఞతాపూర్వకవందనములు.

త్వరపడుడు! ఇప్పుడేత్వరపడుడు!!

(సం) మాడపల్లిరామచంద్రశాస్త్రి
కార్యదర్శి-

ని: రా: ఆంధ్రమహాసభ

హైదరాబాదు,౩౧ ౧

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీరావి నారాయణరెడ్డిగారు అక్టోబరులో ఆదిలాబాదు జిల్లాపర్యటనసందర్భమున మిగిలిపోయిన ఆదిలాబాదుతాలూకా పర్యటనజరుపుటకై ౧౧ ఆజాను ౧౩౪౯ ఆదివారమువెళ్లిరి ఆదిలాబాదు కేంద్రమునందు తాలూకాఆంధ్రజనసంఘమును స్థాపించి తిరిగి ౨౫ ఆజాను ౧౩౪౧ గురువారము హైదరాబాదునగరమునకువిచ్చేసిరి

ఆంధ్రమహాసభ అర్గనైజింగుసెక్రటరీ వట్టికోట ఆళ్వారుస్వామిగారు వృషసం॥ కార్తీక బ॥ ౧౪(౮-౨-౪౧) శనివారము వెళ్ళుచున్నారు. ఆంధ్రమహాసభాధ్యక్షులవారు నవంబరుమాసాంతమువరకుగాని, డిసెంబరు మొదటివారమునగాని చేయబోవు నిజామాబాదుజిల్లా పర్యటనసందర్భమున కార్యక్రమమేర్పాటుచేయుటకు శ్రీఆళ్వారుస్వామిగారు పైతేదీన వెళ్ళుచున్నారు.

స్టేట్ లైబ్రరీ-
క్రొత్తసూచనలు

హైదరాబాదు (దక్కన్) నగరమందలి స్టేట్ లైబ్రరీ మౌలవి అనీసుర్గుల్ ఆబాదీ రహీంతుల్లాభాన్ భాన్ ఆసైబ్రరీపాలకవర్గమునకు క్రొత్తకేటలాగుల ఏర్పాటుగురించి రాష్ట్రములో ఇతరస్థలములయందే గ్రంథాలయములు ఏర్పాటునుగురించియు ఒకపథకమును సూచించినారు. ఇప్పుడున్నకేటలాగు గ్రంథములను గురించి సరిగా తెలుపుటలేదు కాబట్టి నవీనపద్ధతులపై సరియైనగ్రంథదర్శనను తెలుపు ఒక కేటలాగు తయారుచేయవలెనని వారి సూచన. ఇప్పుడుఈగ్రంథాలయమందు ౫౦౦౦౦ గ్రంథములున్నవి. వాటిలో ౧౨౦౦౦ వ్రాతప్రతులు ఈవ్రాతప్రతులలో కొన్ని ఎక్కడను దొరకనట్టివనుచున్నారు.

౩ లక్షలరూపాయీలు ఖర్చుచేసి ఈరాష్ట్రములో ఆయాస్థలములలో జనులకందరికిని ఉపయోగించునిమిత్తము గ్రంథాలయములను స్థాపించవలెనని రెండవసూచన.

ఇప్పుడు ఈసూచనలనుగురించి పాలకవర్గమువారు ఆలోచనచేయుచున్నారు- వారలనిర్ణయం ప్రభుత్వమువారికి తెలియజేయబడును-

---

జిల్లాలలో నీటివసతులు

హైదరాబాదురాష్ట్రములోని జిల్లాలలో, గాగుమనీటికిగాను కొన్నినిర్మాణాలుజరిగినవి. ౧౩౪౯ ఫసలీలో ౩౭లక్షల ౭౫వేలుపెట్టినవి. అందుముఖ్యమైనవి వరంగల్ నిజామాబాదు గుల్బర్గా తుల్జాపూరులలో జరిగినవి. ఇదికాక ఇంకా ౨౧ క్రొత్తస్థలాలలోనీటివసతులకై మునిసిపాలిటీలను, విద్యుచ్ఛక్తిని ౩౭ లక్షల రూపాయలు ఖర్చుచేసి నిర్మించుటకై ఒకప్రణాళికసిద్ధముచేయబడినది ఇంతవరకు జాల్నా,ఔరంగాబాదు, లాతూరు, రాయచూరు నాందేడుమొదలగుస్థానాలలో క్రొత్తయైయున్న పైపుల మార్గానింపుచున్నారు ౧౩౪౯ ఫసలీఖుపునకై ఒకశాఖఏర్పాటయ్యెను. అనాటినుండి యింతవరకు ౬౬ లక్షలవిల్లకరూపాయిలు ఖర్చయ్యెను బావులమరమ్మత్తుపని ప్రత్యేకముగా ఒకప్రత్యేకఫండు ఇంజనీరులవశముచేయబడినది.

హైదరాబాదు ధరలు

తేది ౫-౨-౫౧ వ

వల్లా ౧కి ౧-౨౧ సేర్లతూకముధరలిన్నీ సాకిరే

విద్యపు	పల్లా ౧కి ధర
	రూ. అ. పై.
ఓడిసాంబల్లు	౨౮ నుండి ౨౫, ౨౬
సంబల్లు	౨౮ ౮ ౦
కిల్లిజోగాలు	౨౩ ౮ ౦
రాంసాగర్లు	౨౧ ౮ ౦
సానక్రాం	౨౨, ౨౩ క్రొత్తవి
	౨౩౪ ౨౮ పాతవి
ఆర్కాటి	౧౧ ౮ ౦ ౨౧౪ క్రొత్తవి
	౨౨ ౮ ౦ పాతవి
కోనామతి	౨౧ నుండి ౨౩౪వరకు
బుడుములు	౨౦ ౦ ౦
బేగారి	౧౯, ౨౦ ౨౧ వరకు
గోధుములు	
షర్బతి	౨౨౪ ౨౧
బన్సి	౨౧ ౧౯ వరకు
అమ్మకరి	౧౯ ౦ ౦
పోటియా	౧౮ ౮ ౦
ఎర్రగోధుమలు	౧౭౪
తెల్లజొన్నలు	౧౭, ౧౦౧౦
పచ్చజొన్నలు	౯౪
శనగలు	౧౮౪ ౧౯ వరకు
కందులు దమ్ముక	౧౧
మినుములు	౧౮ ౧౩౪
అంకలు	౧౮౧౦
సజ్జలు	౧౧ ౧౧౪
పప్పులు	
శనగ పప్పు	౨౩ ౦ ౦
కంది ,,	౧౬ ౮ ౦
పెసరపెసర,	౨౧ ౨౨ ౮ ౦
అంక ,,	౧౮ ౧ ౦
మినప ,,	౧౮ ౦ ౦ ౧౩౪
పెసర ,,	౧౯ ౦ ౦
బెల్లము	౧౩ నుండి ౧౫,౧౬ వ.
ఉప్పు	౧౨, ౧౧ ౮ ౦
పుల్లిగడ్డ	౧౬౪ నుండి ౧౭౪
వరుగు మందిడి	౫౮ వరకు క్రొత్తది
చక్కెర మణుము [౪౦ సేర్లు]	
జావా ,, ,,	౧౮ ౦ ౦
బొంబాయి ,,	౧౩ ౧౮ ౦
మద్రాసు ,, ,,	౧౩ ౧౫ ౦
నిజామాబాదు ,, ,,	౧౩ ౧౨ ౦
ఎర్రచక్కెర ,, పల్ల	౧౩, నుండి ౧౫ వరకు
దర్దచక్కెర ,, ౪౦ సే.	౧౬ ౧౨ ౦
ఎల్లిగడ్డ మణుము ౧౨ సే.	౫ ౮ ౦
అల్లం ,, ,,	౬-౮-౦, ౫-౮-౦
మణుము ౧౨ సే	
కొబ్బరనూనె ,,	౫ ౧ ౦
కుసుమనూనె ,,	౫ ౦ ౦
నువ్వులనూనె ,,	౪ ౦ ౦
వేరుశెనగనూనె ,,	౩ ౪ ౦ ౩ ౬ ౦
కిరోసిన్ (గ్యాస్), డబ్బా ౧కి	౪-౧౨-౦
నెయ్యి మణుము ౪౦ సేర్లు	
విదరు నెయ్యి ,,	౬౫ ౦ ౦
తెలంగాణ ,,	౫౫ ౦ ౦ ౫౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧ ౬ ౦
ఆముదాలు బస్తా ౯,	౯ ౮ ౦
వేరుశెనగ ,,	౮ ౪ ౦
పప్పు ,,	౧౨ ౦ ౦
బంగారు తులా ౧కి	౫౨ ౦ ౦
వెండి ౧౦౦ తు	౬౧ ౮ ౦
,, తు ౧కి	౦౪ ౯ ౪ ౬
సవరన్ ౧కి హాలిసూ.	౩౩ ౮ ౦
మారకం	
హాలిక కల్దారు	౧౫ ౧౫ ౬
కల్దారు హాలీలు	౧౫ ౧౩ ౬

బొంబాయి ధరలు
(అక్టోబరు ౩౧వ తేదిన)

	రూ. అ. పై.
బ్రోచి ప్రత్తి (ఏప్రిల్-మేవాయిదా కంట్రాక్టు)	౨౩౫-౮-౦
ఉమ్రాప్రత్తి (డిసెంబరు-జనవరి వాయిదా)	౧౯౮-౮-౦
,, ,, (మార్చివాయిదా)	౧౮౯-౮-౦
(నవంబరు ౬ తేదీన)	
వెండి (తయారు) తులాలు౧౦౦కి	౬౩-౧-౦
,, (నవంబరువాయిదా) తు.౧౦౦కి	౬౨-౧౫-౦
,, (డిసెంబరు ,,) ,,	౬౨-౧౫-౦
బంగారు (తయారు) తులం౧కి	౪౩-౧౧-౦
,, (నవంబరు వా॥) ,,	౪౩-౧౨-౦
,, (డిసెంబరు) ,, ,,	౪౩-౧౧-౬

గమనిక:-

పైధరలు పీలైనంతవరకు సరియైనవిగా తెలుపు చుందుము. అయినను ఏమైన పొరపాటుండినచో దానికి పత్రికవారు బాధ్యులుకాజాలరు.

స్థానిక వార్తలు

[illegible] హైదరాబాదు రాష్ట్రములో బందిపోట్లను కావించి దొంగ తనాలు చేసినవార్త ప్రకటింపబడినది. వారినుండి ఇప్పుడు ౪౦౦౦౦ రూ॥ విలువగల సొమ్ములు బయటపడినవి. ఇంకను పోలీసువారు విచారించు చున్నారు.

... ...

కోటీలోనున్న హైదరాబాదు [illegible] ములో శివవాస్త్రతమును సాగించుచుండిరి. వారికి [illegible] వానిని మూసివేయించిరి.

... ...

నవాబ్ అలీయావర్జంగు బహాదూరు గారు బొంబాయి మీదుగా ఢిల్లీలో సంస్థానాలమంత్రుల సభలో పాల్గొనుటకు వెళ్ళినారు.

హైదరాబాదు సంస్థానపట్టు[illegible] [illegible]

[illegible]

హైదరాబాదు ఆర్ట్సు [illegible] సంస్థాపింపబడినది. దాని ప్రారంభోత్సవము [illegible] ఆధ్యక్షత వహించిరి.

... ...

[illegible] సంపూర్ణ [illegible] ముల్కీ [illegible] ముల్కీలుకానివారు [illegible]

... ...

హైదరాబాదు [illegible] ౧౧ సంవత్సరముల [illegible]

[illegible]

... ...

[illegible] శీఘ్రమే హైదరాబాదు [illegible] నాలుగు రోజులలోనే ఉండి—

ఆంధ్ర దేశ గ్రంథాలయసంఘము

పాలకవర్గసమావేశము

హైసంఘముయొక్క పాలకవర్గసమావేశము ౧–౧౧–౪౧ తేదీన బెజవాడ [illegible] శ్రీ [illegible] గ్రంథాలయ [illegible] అధ్యక్షతను సమావేశమైనది—

[illegible]

౧౯౪౧–౪౨ సంవత్సరముకు బడ్జెటు [illegible] ఆంగీకరింపబడి, ఆంధ్రమహాసభకు సంఘపక్షమున ప్రతినిధులను నియమించుటకు కార్యదర్శికి అధికారమియ్యబడెను.

ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమము యొక్క చరిత్రను [illegible]

[illegible]

శ్రీయుతులు [illegible] సన్మానించుటకు [illegible] ర్మానించబడెను.

హరిజనులను దేవళములలోకి రానిచ్చుటకై ఆందోళన

మైసూరు సంస్థానములోని [illegible] మైసూరుస్టేటు కాంగ్రెసు కార్యసభ్యు [illegible] ఇంటింటికిపోయి హరిజనులు దేవళములలోకి [illegible] ప్రచారముచేయుటకు [illegible] ప్రారంభించినారు— మైసూరు సంస్థానములో ఇట్టి ప్రచారము చేయుటకు అఖిలభారత హరిజనసేవక సంఘమువారు [illegible] ప్రచారము [illegible] కాంగ్రెసు సంఘము [illegible] ప్రారంభించి జరిపినారు

భారతదేశ స్వపరిపాలనకై విజ్ఞప్తి

లండనులో "ఇండియా లీగు" [illegible] భారతదేశమునకు [illegible] పూర్ణస్వరాజ్యమును పొందుటకై సరియైన కాలనిర్ణయము చేయవలెను.

[illegible] భారతీయుల ప్రభుత్వనిర్వహణ [illegible] (౩) భారతీయులు, [illegible]

[illegible]

సమరమధ్యమున నాయకునిమార్చరాదు

డాక్టర్ పట్టాభిగారి అభిప్రాయము

నవంబరు ౧ వ తేదీ వేలూరు జైలునుండి విడుదల అయిన డా—పట్టాభిసీతారామయ్యగారు [illegible] బందరు చేరినారు, [illegible]

"(౧) కాంగ్రెసు కార్యక్రమమును [illegible] కాంగ్రెసువారు [illegible] పట్టాభిగారిట్లు సమాధానమిచ్చిరి—

(౧) మహాత్ముడే [illegible] గాంధిమహాత్ముని [illegible]

[illegible]

పగాన్లో సీరుగారి గ్రామానికవస్థ

భారతదేశ [illegible] నిరసనలు [illegible] పగాన్లో సీరుగారి [illegible] గ్రామంలో రాత్రి [illegible] గంటలనుండి తెల్లవారు గంటలవరకు [illegible] రములు నిషేధింపబడినట్లు [illegible] కరాచిలో అధికారులు [illegible] చెప్పచున్నారు.

విదేశములలోనున్న మన సైన్యానికి
[illegible] పుస్తకాలు, వారపత్రికలు, [illegible] చాలా అవసరమున్నది
ఇంగ్లీషువిగాని - దేశభాషలవిగాని
[illegible] పంపండి

'పాకిస్థాన్' ప్రయత్న ఫలము కేవలము అశాంతియే

దానిచే ముసల్మానులకైనను శాంతిసౌఖ్యములుండవు

'అఖండహిందూస్థాన్' ప్రయత్నమునుగురించి మున్షీగారి ప్రవచనము

నవంబరు ౨ తేదిన లాహోరులో "అఖండహిందూస్థాన్" సమావేశము జరిగినది. అందు కే. యం. మున్షీ గారు అఖండ హిందూస్థానము యొక్క గూఢార్థమును ఈవిధంగా ప్రవచన చేసిరి.

అఖండహిందూస్థానము భారతీయవిజ్ఞానసౌధమునకొక ప్రసాదివంటిది. ఇదిమన ఊహాతీతమయిన ప్రాచీనకాలంలో పుట్టి అనేకశతాబ్దముల నుంచి అనేకకష్టాలను కొట్టుకొనివచ్చి ఇంకను బలవంతమై నిలబడియున్న విజ్ఞానాని కిదినిలిచియున్నది. మానవజాతిదాస్య విమోచనార్థమిది నిలిచియున్నది. ప్రస్తుతం దేశములో ఒక అల్పసంఖ్యాకమగు సంఘము రాష్ట్రీయాధికారమును వాంఛించుచున్నది. ఇందుకు ముస్లింలీగు భారతదేశైక్యస్థాపనాదృష్టిని వీడి పాకిస్థాన్ ఆందోళనతో భారతదేశవిచ్ఛేదనకు పాల్పడినది. ఒకానొక కాలమునుండి మనము ప్రతిష్ఠితము చేయుచున్న జాతీయబలమును చీల్చివేయుటకు ప్రబలప్రయత్నము లొనర్చుచున్నారు. ముస్లింలీగుయొక్క కృత్యములు దేశములో శాంతిని విచ్ఛిన్నము చెడగొట్టుటకు ప్రబలకార్యము లగుచున్నవి. దేశములో ఒకముస్లింజాతిని నిర్మించుటకు భారతజాతీయతను నిరాధారముగా చేయుటకును ఒక మహోద్యమాన్ని సాగించుచున్నది. "పాకిస్థాన్" ముస్లిములకు మాతృభూమిగాను ఒక ఇస్లామిక్ రాజ్యంగాను ఏర్పడవలెనను ఆశతో ఒక రాజకీయోద్యమమును సాధించుకొరకు ముస్లింలీగు ఇస్లాంమతము నుపయోగించుచున్నది.

విచ్ఛేదసహాయకశక్తులు

భారతదేశమునిట్లు చీల్చి చెండాడజూచుచున్నవారికి అనేకసహాయములు లభించుచున్నవి. ఒకవైపు ముస్లింసంఘము మతావేశ పూరితమై యుండుటయు జాతీయవాదులగు ముస్లిములు ఒకప్రబలసంఘముగ నేర్పడకుండుటయు, ఇందు కుపద్య ప్రాచ్య ముస్లిములు పాశ్చాత్యభూతిని మాత్రము ఈవి ప్రతివాదులకు సహాయకములగుచున్నవి.

తమరాజకీయవాంఛల తృప్తితీర్చుటకై మతావేశమునొక సాధనముగ చేయుటవల్ల దేశములో అశాంతి హత్యలుమున్నగుదారుణ వ్యాపారములు ప్రబలినట్లుగనేకాని యంతమాత్రమున వారియాశయము లేవియు ఫలించవు. ఇట్టిహత్యలెన్నిజరిగినను దేశస్వాతంత్ర్యము సంభవించజాలదు.

ముస్లిములుకాని వారిని సంకెళ్లతోకలుగా భావించుచున్నారు. తమరాజకీయాశయములు సాధనకై మతావేశమును సాధనముగ నుపయోగించుచున్నను, ముస్లిములెన్ని బలహీనులుగా నున్నను ఆబలహీనులు తమసంఘముల నాశాయోధములకు బలిచేయుబడుటయు, తమ స్త్రీలు మానభంగముల పాలగుటయు, తమ దేవాలయముల పవిత్రతకు భంగము కలుగుటయు చూచిసహింపజాలరు.

ముస్లిములొక ప్రత్యేకజాతికి సంబంధించినవారుకారు. సర్వభారతజాతికిని సంబంధించినవారు. భారతదేశచరిత్రలో ఎన్నడును తక్కిన భారతదేశానికి విరుద్ధమైనదియే ఆశయమును గాని వారవలంబించి యుండలేదు. కాబట్టి ముస్లిమజాతి భారతదేశములో ఒకప్రత్యేకజాతియను వాదనచారిత్రికముగా సత్యదూరమయినది. ఇంతే గాక ౧౯౧౯ సం-నుండి గాంధిమహాత్ముడు జాతీయ కార్యక్రమములో హిందూముస్లిం ఐక్యతను అన్నిటికంటె ముఖ్యతమమయినదిగా నిర్ణయించినాడు అట్టి ౧౯౨౦ సం-నుండి దానికొరకు కృషిచేసినాడు. కాని నేటిపరిస్థితియో! అతడు ఇస్లాంఆశయములకు శత్రువనిభావింపబడుచున్నాడు. అతడుసృష్టించిన భారతజాతియైక్యత విధ్వంసమగుచున్నది.

ముస్లిములు ప్రత్యేకజాతిగా ఏర్పడు ప్రయత్నమరికట్టబడినచేతప్ప భారతదేశము తన స్వాతంత్ర్యపథమున నొక్కయడుగైనను ముందుకువేయజాలదు. విచ్ఛేదవాద మెప్పుడు తొలగిపోవునో అప్పుడు స్వరాజ్యము దానియంత నదియే రాగలదు!"

కర్మలనుబట్టి రాజ్యప్రతినిధి నిర్ణయము

దాని చెడుగులగురించి కుంజ్రూ హెచ్చరిక

ఏపక్షమునకుచెందని నాయకుల మహాసభవారుస్థాపించిన స్థాయి సంఘములో సభ్యుడును, "సర్వెంట్సుఆఫ్ ఇండియాసొసైటీ" అధ్యక్షుడును నగు పండితహృదయనాథ కుంజ్రూగారు అక్టోబరు ౨౯వ తేదిన అలహాబాదు విద్యాపీఠ విద్యార్థుల కుపన్యసించుచు కర్మలనుబట్టి రాజ్యప్రతినిధుల నిర్ణయముచేయుపద్ధతివలని దోషములనుద్ఘాటించి ఆపద్ధతిని ప్రజాప్రతినిధుల శిక్షముకానప్పుడు తొలగిపోకుండటకుండు ప్రధాన పాలకవర్గమును భారతదేశ క్షేమాభిలాషి ఎవరును వాంఛింపజాలరని వారుచెప్పిరి. దేశములో వివాదములను ఈపద్ధతిచే తొలగించజాలమనిరి. భారతదేశములో ఏపార్టీవారుగాని, బాధ్యతగల ఏనాయకుడును గాని వాటినికోరియుండలేదు. ప్రదేశప్రతినిధుల పద్ధతినిగరించి అసంతృప్తిని ఎవరును తెలుపలేదు. కర్మప్రతినిధిపద్ధతిని సమర్థించుటకు చాలినఉపపత్తులు దాహరించలేరు. ఈ కర్మప్రతినిధిపద్ధతి డిక్టేటరులశకమునందు రాజ్యములలో కనపడుచున్నది. ఇంతవరకు ప్రజాస్వామ్యములందానిని స్వీకరించలేదు. భారతదేశములో ప్రజాభిప్రాయమునకు లొంగి అదితొలగవలెననిన తొలగిపోవుట్టి ప్రధానపాలకవర్గముతగదనిరి. కష్టసమయములలో అట్టివర్గము మంచిప్రయోజనముండునట్లు సామర్థ్యముతో పనిచేయజాలదు. భారతదేశములో అట్టి పద్ధతి పెట్టుటవల్ల బ్రిటిషురాజ్యాధికారము ఈ దేశముపై అంతకంతకు ఎక్కువగును.

భారతదేశమునేడ చర్చిలువైఖరి

సప్రూకమిటీవారి అసంతృప్తి

అలహాబాదులోజరుగుచున్న నిష్పాక్షిక నాయకుల సమావేశము నవంబరు ౨ తేదీతో ముగింపబడినది. రెండవతేదినాటిసభలో స్థాయిసంఘ పక్షాన, ఒకతీర్మానంఅంగీకరింపబడినది. దాని స్వరూపమేమనగా చర్చిలు, రూజ్వెల్టుగారలు చేసిన వాగ్దానాలలో భారతదేశాన్ని గురించిన విచిత్రవైఖరి యీకమిటీవారి తీర్మానములో ఖండింపబడినది. అట్టితీర్మానమును సర్ సప్రూగారు ప్రకటించినారు. అందుముఖ్యముగ గమనించదగిన భాగములిట్లున్నవి.

"చర్చిల్ రూజ్వెల్టుల ప్రకటనమానవలోకమునకంతకును సంబంధించిన ప్రధానసిద్ధాంతము లకు సంబంధించినదని అమెరికా విదేశాంగమంత్రి కార్డెలుహల్లుగారు అనియుండిరి. అట్టిఅశయము లే బ్రిటిషు ఉపప్రధానియగు అట్లీగారును చెప్పినట్లు ప్రకటింపబడియుండెను. చర్చిలుగారు ప్రధానామాత్యులైన పిదప భారతదేశమును గూర్చి వారుచేసిన ప్రకటనయొక్కటే. ఈప్రకటనలోనిభాష వైఖరినిచూచినంతనే బ్రిటిషువారు అధికారమును భారతీయుల వశముకావింతురా? భారతదేశమున కెన్నటికైనను స్వాతంత్ర్యము లభించునా? యను సందేహములుదయించుచున్నవి, ప్రకటనలోచర్చిలుగారి మాటలిట్లున్నవి, "భారతరాజ్యాంగాభివృద్ధి విషయమునగాని, బర్మామున్నగు సామ్రాజ్యాంతర్గతదేశముల రాజ్యాంగాభివృద్ధి విషయమునగాని అప్పుడప్పుడు ప్రభుత్వమువారుగావించిన ప్రకటనలలోని యాదర్శములకు యీప్రకటనవల్ల మార్పేమియుకలుగదు. భారతదేశమునకూ మాకూగల దీర్ఘసంబంధజనితములగు బాధ్యతలకులోనగి, భారతదేశములోని వివిధజాతి మతవర్గములయెడ ప్రభుత్వమునకుగల బాధ్యతలకువిరుద్ధముగ బ్రిటిషుసామ్రాజ్యములో భారతదేశమునకు సమగౌరవముకలుగునట్లు చూచుటకు గతయెంపలి ఆగస్టు ప్రకటనద్వారామేము సర్వభావకంకణముకట్టుకొంటిమి" ఇవిచర్చిలుగారిపలుకులు, గతయెంపలి ఆగస్టు ప్రకటనలోని సిద్ధాంతములే భారతదేశమునకు ముడిపెట్టబడునవయినచో ఆసిద్ధాంతములుగల ప్రకటన భారతీయులలో నెవ్వరికిని సంతృప్తినిచ్చియుండలేదు. ఆ ప్రకటన భారతదేశములోని యశాంతినేమియు తొలగింపజాలకపోయెను. బ్రిటిషుప్రభుత్వమునకుతోడ్పడనిరాకరించువారిని ఆకర్షించుటకు మారుగ ప్రభుత్వమునకు మిత్రులుగనున్నవారిని, ఇకముందుమిత్రులుగనుండదలచినవారిని విశ్వసింపజేయుటకుబదులు ఆప్రకటనభారతప్రజలకు ఆగ్రహమునురగుల్కొల్పెను. దానితోప్రజలకుగల అనుమానములు ప్రబలమైనవి. గతయెంపలిఆగస్టు ప్రకటన అట్లాంటిక్‌వాగ్దానమునకు పూర్తిగ భిన్నమయినది. దానిలోఅనేక హేతువ్యాప్తకరములున్నవి. అదిఅపుష్టారము. కనుక అదిభారతీయులకేమాత్రము తృప్తికరముకాదు.

మాకమిటీ కోర్కెలు

"అసందిగ్ధము, సుస్పష్టరయుక్తమునగు భాషలో భారతదేశ భవిష్యత్తునుగూర్చి స్పష్టమగు ప్రకటనఅవసరము అదియింతకుపూర్వమే చేయబడవలసియున్నది. అట్లుచేసియుండినచో యుద్ధానంతరము భారతదేశస్థితి బ్రిటనుమున్నగుఅధినివేశరాజ్యములవలె నుండునుగదాయని భారతీయులకొక నమ్మకముకలిగియుండెడిది. బ్రిటనుకు విజయముకలిగినపిదప భారతదేశమునకు అస్వతంత్ర్యరాజ్యచిహ్నములేవియు నుండరాదు. బ్రిటనుకు, ఇతరఅధినివేశ రాజ్యములకునుగల గౌరవఅధికారములుభారతదేశమునకుండవలెనని మాకోరిక. బ్రిటను భారతదేశముల మధ్యగల రాజ్యాంగసంబంధములగూర్చి యిట్టిప్రకటనచేయుటలో భారతదేశరాజ్యాంగపద్ధతి ప్రతిబంధకముగ నుండరాదనియీకమిటీవారి యుద్దేశ్యము. కనుక శాంతిసభలోగాని, ఇంతర్జాతీయసభలలోగాని, భారతదేశప్రతినిధులు ఇండియాప్రభుత్వముచేత నిర్ణయింపబడి ఇండియాప్రభుత్వమునకు బాధ్యతకలిగియుండవలెనేగాని ఇండియామంత్రికి వశులైయుండరాదు. దీనికిశాసనము మార్పనక్కరలేకయే ఆచరణద్వారాయిట్టిమార్పు చేయవచ్చుననియీకమిటీవారి యుద్దేశము."

జి. రఘునాథ్‌మల్

బ్యాంకర్

ఆబిద్‌రోడు, హైదరాబాదు-దక్కన్.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును

బ్రాంచీలు:—

జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు.

పత్తర్‌ఘట్టి హైదరాబాదు.

దియోలీ ఖైదీల నిరాహారదీక్ష

ప్రభుత్వ ప్రకటనపై గాంధిమహాత్ముని విమర్శ

దియోలీలో నిర్బంధింపబడిన రాజకీయఖైదీలు, ప్రభుత్వమువారి ఏర్పాటులు తమకుతృప్తికరముగాలేనందున తమకుకావలసినసమపాయములనేర్పరుచుటకై ప్రభుత్వము వారంగీకరించువరకును తమఅసమ్మతినివెల్లడించుచు నిరశనవ్రతమారంభించిరి. దానిపై ప్రభుత్వమొక పత్రికటనను వెలువరించెను. ఆప్రకటననుగురించి గాంధీమహాత్ముడీవిధముగా విమర్శచేసెను.

"నాటిమాటికి ఖైదీలు ఉపవాసాలుచేయుట నాకసమ్మతము. అయినాకొన్ని సమయములలో వారికిగల కొన్నిఅసౌకర్యములను తొలగించుకొనుటకుగాని తమయాత్మగౌరవమును రక్షించుకొనుటకుగాని అఖైదీలకంతకంటె ఉత్తమప్రక్రియ వేరొకటిలేదని చెప్పగలను. అట్టిఖైదీలవిషయమై ప్రభుత్వసమాధానముచాలా దూరదృష్టిలోపించియున్నది. అన్యాయకృత్యములుపాలయిన ఖైదీలు దౌర్జన్యరహితముగ కాయశోషణరూపమున ప్రభుత్వమునకు తమకష్టమును నివేదించుచుండ ప్రభుత్వమువారా విజ్ఞప్తులతోవిరోధించుట ప్రజాసంతృప్తికి వినాశహేతువు. ప్రభుత్వము ప్రజాభిమతములను పాటించునదే యైనచో యిట్టిచర్యకుపూనుకొనుట సంభవింపదు. ఎమ్-ఎన్. జోషిగారినివేదికనుబట్టి ఈఖైదీ లకొరకలు న్యాయసమ్మతము అనకతప్పదు. అక్రమఘటితములగు కష్టములను తొలగించుటకు సహాయమత్యావసరము."

రాజకీయ ఖైదీల విడుదలకు నిరాకరణ

క్రొత్తఢిల్లీలోజరుగుతూన్న భారత అసెంబ్లీలో అక్టోబరు ౨౯ నాటిసభలో సభ్యులప్రశ్నలు ధాటిగాసాగినవి. అందులో నావల్‌రాయ్ అను సభ్యుడు రాజకీయఖైదీల విడుదలవిషయమై హోంమెంబరును ఈవిధంగా ప్రశ్నించినాడు. "ప్రజాసమూహానికి ప్రభుత్వముపై విశ్వాసముంకురించుటకుగాని ప్రజలనుండి విశేషంగాయుద్ధసహాయాలనుపొందుటకుగాని, ప్రభుత్వమువారు రాజకీయఖైదీలను విడుదలచేరా?" ఈప్రశ్నకుసమాధానంగా హోంమెంబరు "లేదు" అని రెండక్షరాలతో ముగించినాడు. అసభ్యుడేమల్లీ యిట్లాప్రశ్నించినాడు. "ఈనిర్బంధితులందరిని ఒకమారుగా విడువకపోయినా కొంతమందినయినావిడువవలయుననియు, లేనిచో హైస్సాయిసలహాసంఘమువారికిప్రధయినా ముస్లింలీగును డిగానికాంగ్రెసుసంస్థనుండి గానిసభ్యులకవరమైనచో ఖైదీలలోనే తీసుకొనవలసివచ్చునేమోయనియు ఇందువల్ల యీవిషయమై ఆలోచించవలసినదనియు ఒకపార్లమెంటుసభ్యుడు ఆమెరీగారినడిగినటగదా?" "నాకేమీతెలియదు" అని సమాధానమిచ్చారు మెంబరుగారు. ఇంకొకసభ్యుడు మెంబరుగారి నీవిధముగా ప్రశ్నించినాడు రష్యాకేకు మిత్రకరములోని దయవదిగదా, పూర్వము కమ్యూనిష్టు చర్యలకై బంధించిన ఖైదీలను ప్రభుత్వమువారు విడిచెదరా?" దీనికి హోం మెంబరుగారు, "ఈవిషయమై చర్చించుటకు నవంబరు ౩వ తేదీన అవకాశమీయబడును" అని సమాధానమిచ్చిరి

చందా వివరము

౧ సంవత్సరమునకు రు 6

౬ మాసములకు రు 3

(బిటిషిండియాలో

సంకెచందా

౧-౮-౦ కల్గాను)

పాతపత్రికలకు

వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

UBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 16 | **Hyderabad-Dn** | **Monday 10th November 1941** | *Number* **52**

హైదరాబాదు పురపాలకసంఘము

హైదరాబాదు పురపాలకసంఘముయొక్క వార్షికసమావేశము అక్టోబరు ౨౮ వతేదిరాత్రి రాజ్రిరాజాకరణ బహదర్ గారి అధ్యక్షతనజరిగెను. ఉపాధ్యక్షుని ఎన్నికలుజరిగినవి. సయ్యద్ మహమ్మదుమహబుల్ గారికి ౧౩ ఓట్లును మహమ్మదుఅలీముస్తఫీగారికి ౧౨ఓట్లునులభించినవి. అందు రెండవవారుఎన్నుకొనబడిరి-

క్రొత్తసంవత్సరమునకు పురపాలకసంఘముయొక్క స్థాయిసంఘముసభ్యులుగా నుండుటకై మహబూబ్ఫాజిల్, కృష్ణస్వామి ముదిరాజు, మహమ్మదు అమ్జాద్ద్దీన్ ఖాన్-యార్ సుష్త, రాజామహబూబ్‌కరణ్, రాజాబహదర్ వెంకటరామారెడ్డిగారలు ఎన్నుకొనబడిరి.

అక్టోబరు 30 వతేదిన పురపాలకసంఘముయొక్క అసాధారణసమావేశముజరిగెను. ...

ఆర్యసమాజ కార్యదర్శికిశిక్ష

జాలిబ్ సగరుదవాజు

సాహుకార్లసమితి

పెట్రోలు దొంగఅమ్మకం

సికింద్రాబాదులో పద్మశాలి యువజనశాఖా సంఘ స్థాపన

కాంగ్రెసు సహకారము పొందుడు

బ్రిటిషు ప్రభుత్వముపై లండను భారతీయుల ఒత్తిడి

బ్రిటనుకు—భారతదేశ సహకారపువిలువ

బ్రిటనుకు ఒక బ్రిటిషు పత్రికయొక్క హెచ్చరిక

ఆధునిక యుద్ధపరిస్థితులలో భారతదేశపు స్థితిగతులను విమర్శించుచు బ్రిటిషుపత్రికలలో కొకటియగు "న్యూస్టేట్సుమన్ అండ్ నేషన్" అనుపత్రిక "భారతదేశము-యుద్ధసామీప్యము" అనుసర్థముగల శీర్షికతోవిట్లువ్రాసినది-

"యుద్ధము, బర్మా-భారతదేశముల సింహద్వారములను సమీపించినట్లు తెలిసినమీదట రష్యనుల, కాకసను, కాస్పియనుసముద్రతీరముల వద్ద నెదుర్కొనజేయవలసివచ్చుచో అప్పటిజయాపజయ నిర్ణయవిధానమున భారతదేశాభిమానము సాటారుదవిజను సహస్రములబలముకంటె విలువగలదైయుండును, బ్రిటను భారతదేశముతో సమాధానపద్ధతి కంగీకరింపవలసియున్నది- ...

యుగోస్లావియాలో దారుణచర్యలు

కావలెను

మావరంగల్ బ్రాంచిలో పనిచేయుటకు నెలనకిరు-30-౩౪-౧౦ వేతనముపై ఏజంట్లుకావలెను. వారు రు౫౦/-వాటాలు కొనవలసియుండును- వరంగల్లో మకు వాడయందుండు శ్రీ కె. కాశీనాథజంగ్లాల్ గుప్తెదారుగారు మా బ్రాంచి మేనేజరుగా ఏర్పాటుచేయబడి యున్నారు- దరఖాస్తులు "ఇండియా యిన్సెస్టుమెంట్ ట్రస్టు లిమిటెడ్" ఒట్టపాలెం కు వ్రాయుడు.

సికిందర్

హైదరాబాదు నిషాత్ (మినర్వా) సినిమాలోనిది టాకీలో మోడీగారునిర్మించిచేసిన "సికిందర్" (అలెగ్జాండర్) అను టాకీ మొన్న శనివారంనుండి ప్రారంభమైనది. ఈటాకీపై ౧౦౦౦ లు ఖర్చుచేసినారు-ఇదిచాలా ఉత్తమమైన టాకీఅనుటకు సందేహములేదు. సోహరాబ్ మోడీగారు పోరస్ (పురుషోత్తమరాజు) పాత్రనటించినారు- పృథ్వీరాజ్అనువారు సికిందరుపాత్ర ధరించినారు- అచ్చము అలెగ్జాండరువలెనే ఈపాత్ర కనిపించుచున్నాడు. గ్రీకు హిందూపాత్రల వైనికరాజీయవేషములు పౌరాణికచరిత్రపటాలలో వలెనే ... యుద్ధరంగము మహాభీకరముగా చూపబడినది-వేలగుర్రములు వందలకొలది ఏనుగులు, బల్లెములు అమ్ములు, ఖడ్గములు, డాలులు, ఇవన్నియు లోపములేకుండా ప్రదర్శించినారు-పాత్రపోషణ చాలాచక్కగా నిర్వర్తింపబడినది- ...

సాంబమూర్తిగారు

హాలిఫాక్సుప్రభువుకు వ్యతిరేకమైన అల్లరి

పూర్వము భారతదేశములో రాజప్రతినిధిగానుండి, ప్రస్తుతం అమెరికాలో బ్రిటను రాయబారిగానున్న హాలిఫాక్సుగారు అమెరికాలోని డెట్రాయట్ అనే నగరములో ఒక మతాధికారిని కలుసుకొనుటకై ఆయన గృహమును ప్రవేశించుచుండ కొందరు ... ప్రదర్శించిన కొందరు అమెరికా వనితలు ఆయనమీద కోడిగ్రుడ్లు, టొమాటోలను ప్రయోగించినారు ...

"... పైసలకు తగినపనిచేసినందుకు" అని హాలిఫాక్సుగారు రక్షకభటులతో అనిరట.

... హాలిఫాక్సుమీద కోడిగ్రుడ్లుపడినరోజు మంగళవారం ...

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.